




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 7, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## నిధులు మళ్లించారని రుజువు చేస్తే రాజీనామా

### లేదంటే కిషన్ రెడ్డి రాజీనామా చేస్తారా

### కిషన్ రెడ్డి సిగ్గులేని నేత అంటూ మండిపడ్డ కెటిఆర్



సూర్యాపేట,జనవరి6: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపిలకు సిగ్గుశరం, లజ్జలేదని మంత్రికెటిఆర్ మండిపడ్డారు. నిధులు దారిమళ్లించారని కిషన్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిధులు తెలంగాణవి తీసుకుని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఖర్చుచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి టార్గెట్ గా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణ కట్టిన డబ్బులు తీసుకెళ్లి.. ఇతర రాష్ట్రాల అభివృద్ధికి వాడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పింది తప్పని రుజువు చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని అని అన్నారు. లేకపోతే కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కేటీఆర్ సవాల్ విసిరారు. కిషన్ రెడ్డి లాంటి సన్నాసి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. ఆయన మాట్లాడేవన్ని అబద్దాలు.. నిలదీస్తే ఒక్క సమాధానం కూడా చెప్పడని మండిపడ్డారు. హుజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీ వల్ల కార్పొరేట్ శక్తులు

(మిగతా 2వ పేజీలో)



## ఇంటింటికీ మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే

### పటాన్‌చెరులో అత్యధికంగా ఇళ్లపట్టాలు అందచేత

### మంత్రి హరీష్ రావు వెల్లడి

సంగారెడ్డి,జనవరి6: రాష్ట్రంలో ఇంటింటికీ మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర, ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన నియోజకవర్గం పటాన్ చేరని అన్నారు.శుక్రవారం సంగారెడ్డి జిల్లా పఠాన్‌చేరు నియోజకవర్గంలో ఇండ్ల స్థలాల పంపిణీలో పాల్గొని లబ్దిదారులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన నియోజకవర్గం పటాన్ చెరు అని మంత్రి హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన 738 మంది లబ్దిదారులకు జీవో58 ద్వారా మంజూరైన ఇండ్ల పట్టాలను మంత్రి హరీష్ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, టీఎస్ఎంఐడీ ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,

(మిగతా 2వ పేజీలో)

## కామారెడ్డి బంద్‌తో ఉద్రిక్తత

### స్వచ్ఛందంగా వాణిజ్య సముదాయాల మూసివేత

### రైతుల ఆందోళనలన అడ్డుకున్న పోలీసులు

### బండి సంజయ్ అరెస్ట్.. తరలింపు



కామారెడ్డి,జనవరి6: కామారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా బంద్ ఉద్రిక్తంగా మారింది. రైతులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అయితే రైతులు చేపట్టిన ఆందోళన భాగంగా బంద్ పాటిస్తున్నారు. రైతు ఐక్యవేదిక ఇచ్చిన బంద్ కు పలు రాజకీయ పార్టీలు ఇప్పటికే మద్దతు తెలిపాయి. స్థానిక రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కామారెడ్డి టౌన్‌లో వ్యాపార సంస్థలను మూసి వేయించారు. మరోవైపు వ్యాపారులు కూడా స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలికారు. వ్యాపార సంస్థలను మూసేసారు. బందుకు మద్దతుగా విద్యాసంస్థలకు కూడా సెలవు ప్రకటించారు. దీంతో రైతులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. పోలీసులు అప్రమత్తం అయి వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు కామారెడ్డి నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఉదయమే పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయనను ఇంటి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటు కామారెడ్డి పట్టణంలో బీజేపీ నేతలు బైక్ ర్యాలీ

(మిగతా 2వ పేజీలో)



## పార్టీ ఫిరాయింపులపై చర్య తీసుకోవాలి

### పార్టీ మారిన 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఫిర్యాదు

### మొయినాబాద్ పిఎస్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతతు

### కెసిఆర్ అహంకారానికి సమాధి కట్టాలన్న రేవంత్

హైదరాబాద్,జనవరి6: సీఎం కేసీఆర్ అహంకారానికి తెలంగాణ సమాజం సమాధి కట్టాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఫిరాయించిన 12 మంది ఎమ్మెల్యేలపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మల్లు భట్టి విక్రమార్క తదితరులతో కలసి మీడియాతో మాట్లాడారు. తమ ఫిర్యాదుపై లోతుగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులపై సీబీఐ, ఈడీకి సైతం ఫిర్యాదు చేస్తామని అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధమని ప్రకటించారు. కేసీఆర్ పరిపాలనను పక్కన పెట్టి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాడని రేవంత్ ఆరోపించారు. ఎమ్మెల్యేలను బెదిరించి, ప్రలోభాలకు గురి చేసి తన పార్టీలోకి చేర్చుకున్నడని విమర్శించారు. అ 2018లో బీఆర్ఎస్ కు మెజార్టీ ఉన్నా కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేసి కాంగ్రెస్ ను దెబ్బతీసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళమెత్తకుండా ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పీకర్ పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి వాపోయారు. కేసీఆర్ 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మందిని తమవైపు తిప్పుకొని విలీనం చేసుకుంటే తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా స్పీకర్ ఓకే చెప్పారని అన్నారు. అలా పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో సబితకు మంత్రి పదవి, రేగా కాంతారావు, పైలెట్ రోహిత్ రెడ్డికి ఆర్థిక పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు పొందారని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ లో గెలిచి బీఆర్ఎస్‌లోకి జంప్ అయిన 12 మంది ఎమ్మెల్యేలపై ఇన్నాళ్లకు తెలంగాణ పీసీసీ దృష్టి పెట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో

(మిగతా 2వ పేజీలో)

### ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడే నైతిక హక్కు

# బీఆర్ఎస్ సర్కారుకు లేదు

### ఫాంహౌస్‌కి వచ్చిన నలుగురిలో ముగ్గురు కాంగ్రెస్ నుంచి గెలిచినవాళ్లే!

### రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి గెలిచాడు.. ఆ విషయం ఎక్కడా చెప్పడం లేదు

### 'ఎమ్మెల్యేల' కేసులో నిందితులు, బీజేపీ తరఫు న్యాయవాదుల వాదనలు

### తదుపరి విచారణ 9వ తేదీకి వాయిదా



**ఇతర పార్టీల తరఫున గెలిచిన 37 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎసలో చేర్చుకున్నారని.. అలాంటి పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడడం హాస్యాస్పదమని ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర కేసులో ప్రతివాదుల తరఫు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 24 మంది ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుందని.. 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు 13 మంది ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుందని న్యాయస్థానానికి వివరించారు. ఫిరాయింపులను ప్రోత్సహించి ఇంత మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్న వారు ఇప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి ఎలా మాట్లాడతారని నిలదీశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర కేసును సీబీఐకి ఇవ్వాలన్న సింగిల్ జడ్జి ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం, సిట్ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశాయి.**

ప్రభుత్వం తరఫున హాజరైన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదనలు గురువారం ముగిశాయి. శుక్రవారం ముగ్గురు నిందితులు రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి తరఫున వాదనలు కొనసాగాయి. వీరి తరఫున సీనియర్ న్యాయవాదులు డీవీ సీతారామమూర్తి, ఎల్.రవిచందర్, సి.దామోదర్‌రెడ్డి వాదనలు వినిపించారు. 2014 నుంచి ఇప్పటి వరకు బీఆర్ఎసలో చేర్చుకున్న ఇతర పార్టీల ఎమ్మెల్యేల జాబితాను ధర్మాసనానికి అందజేశారు. 104 మంది ఎమ్మెల్యేల బలం కలిగిన ప్రభుత్వం కేవలం నలుగురు సభ్యులను చేర్చుకుంటే కూలిపోతుందా? అని ప్రశ్నించారు. ఫాంహౌసలో నిందితులతో చర్చించడానికి వచ్చిన నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు కాంగ్రెస్ నుంచి గెలిచినవారేనని కోర్టుకు తెలిపారు. రోహిత్‌రెడ్డి కూడా కాంగ్రెస్ నుంచి టీఆర్ఎసలో చేరారని.. ఈ విషయాన్ని ఏ అఫిడవిట్‌లోనూ వెల్లడించకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సింగిల్ జడ్జి.. జరిగిన తప్పుల ఆధారంగా కేసును సీబీఐకి ఇవ్వలేదని, దర్యాప్తు చేసే ఏజెన్సీకి దురుద్దేశం ఉండడంతోపాటు దర్యాప్తులో వివక్ష ఉందని తేలినందునే సీబీఐకి ఇచ్చారని తెలిపారు. నిందితులు కుట్రదారులని ముఖ్యమంత్రే ప్రచారం చేసిన తర్వాత, ఆయన కింద పనిచేసే సిట్ వేరే విధంగా ఎలా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. సిట్ చేసిన తప్పులను అన్ని స్థాయిల న్యాయస్థానాలు ధ్రువీకరించాయన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎలాంటి వివరాలు, సమాచారాన్ని ఇవ్వలేదని సీబీఐ తరఫున హాజరైన డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్‌కుమార్ హైకోర్టుకు తెలిపారు. అన్ని వివరాలు ఇవ్వాలని తాము సీఎసకు లేఖ రాశామని.. ఇంకా స్పందన రాలేదని పేర్కొన్నారు. అప్రమత్తమైన అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్.. కేసు డివిజన్ బెంచ్ ఎదుట విచారణలో ఉండగా వివరాలు అందజేయాలని ఒత్తిడి చేయలేరని పేర్కొన్నారు. ఈ దశలో జోక్యం చేసుకున్న ధర్మాసనం.. కేసు విచారణలో ఉన్నందున, వేచి ఉండాలని సీబీఐకి నిర్దేశించింది.

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు సుమన్ పరామర్శించిన పిసిసి సభ్యులు బిల్యా నాయక్

కొండమల్లేపల్లి జనవరి 06 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండలం దోనియల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు సుమన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు..విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు కేతావత్ భీల్యానాయక్ శుక్రవారం నాడు ధోనియాల గ్రామం లో వారి స్వగృహానికి వెళ్లి సుమన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమన్ త్వరగా కోలుకొని కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని వారు తెలిపారు..సుమన్, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



## వ్యాపారస్తులు వృత్తి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి: మున్సిపల్ కమిషనర్

దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యాపారస్తులకు వృత్తి వ్యాపార లైసెన్స్ లను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మీ వద్దకు వచ్చే మా సిబ్బందికి సహకరించి విధిగా లైసెన్స్ పొందాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, మునిసిపల్ సిబ్బంది కవిత, రవికుమార్ పాల్గొన్నారు.



## సూసైడ్ స్పాట్లుగా హైదరాబాద్ మెట్రో స్టేషన్లు చర్యలేవి?

హైదరాబాద్, వార్త మిర్రర్, జనవరి 6 : హైదరాబాద్ మెట్రో స్టేషన్లు సూసైడ్ స్పాట్ లుగా మారుతున్నాయి. 2022 ఏప్రిల్ లో ఎస్.ఆర్ నగర్ మెట్రో స్టేషన్ నుంచి ఒక యువతి దూకేసింది. నవంబర్ లో మరో యువతి అమీర్ పేట్ స్టేషన్ నుంచి దూకింది.ఇటీవల ఎర్రగడ్డలో వృద్ధురాలి ఆత్మహత్య కలకలం రేపగా,తాజాగా గుర్తు తెలియని వ్యక్తి ఏకంగా మూసాపేట మెట్రో స్టేషన్లో ట్రైన్ కింద పడి సూసైడ్ చేసుకోవడం బాధాకరం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిఘా పెట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

## మహోజ్వల భారత్ కోసం బిఆర్ఎస్ పుట్టింది

**దేశమంతా రైతన్నలకు ఉచిత విద్యుత్తే కెసిఆర్ లక్ష్యం**

**బిఆర్ఎస్ భువనగిరినేత ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ : బిఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు మహోజ్వల భారత నిర్మాణమే బిఆర్ఎస్ లక్ష్యం అని తెలిపారు ర్యాకల శ్రీనివాస్ బిఆర్ఎస్ ఒక లక్ష్యంతో ఏర్పడిన పార్టీ బిఆర్ఎస్ అందుకే ప్రత్యేకంగా ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తూ బిఆర్ఎస్ ఏ లక్ష్యంతో పుట్టింది మొదలైన విషయాలన్నీ అర్థమయ్యేలా దేశ ప్రజలకు వివరిస్తారని తెలిపారు ఈ దేశంలో ప్రభలమైన గుణాత్మకమైన మార్పు కచ్చితంగా తీసుకొచ్చి ప్రజల బతుకులను మార్చి దేశంలోని ఆలోచన పరులను ఒక్క దగ్గరికి చేర్చి ఒక్క మహో బలమైన భారత నిర్మాణం కోసమే బిఆర్ఎస్ పుట్టిందని అన్నారు భువనగిరి బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



## దేవిడి లోహిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తీగల కృష్ణారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ సభ్యులు తీగల కృష్ణా రెడ్డి అత్యంత సన్నిహితులు నియోజకవర్గ సీనియర్ నాయకులు జల్ పల్లి గ్రామ ముద్దుబిడ్డ దేవిడి లోహిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని టికెఆర్ విద్యాసంస్థలు ఛైర్మన్ తీగల కృష్ణా రెడ్డి క్యాంప్ కార్యాలయలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణా రెడ్డి ఆద్వర్యంలో జరిగింది టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మజీ కార్యదర్శి కప్పాటి పాండురంగా రెడ్డి కందుకూరు మండల ఎంపిటీసిల పోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి ప్రస్తుత మీర్పేట్ కార్పొరేషన్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్ళెం సదానంద్ గౌడ్ పాల్గొన్నారు

# చిలుకానగర్ లో మూడు కోట్ల రూపాయలతో మోడల్ హిందూ స్మశాన వాటిక

**ఎమ్మెల్యేను సన్మానించిన డివిజన్ నాయకులు**

ఉప్పల్,వార్త మిర్రర్,జనవరి 06:చిల్కానగర్ లో మోడల్ హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి ప్రత్యేక చొరవతీసుకొని మూడు కోట్లు రూపాయల నిధులు మంజూరు చేయించి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి తోడ్పాటును కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి భారత రాష్ట్రసమితి డివిజన్ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ బారాస పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే కు కృత్షతలు తెలియ జేసి శాలువాతో సత్కరించి బొకేను అందజేసారు.చిల్కానగర్ డివిజన్ కి మరిన్ని నిధులు మంజూరు చేయించాలని డివిజన్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేసి అభివృద్ధికి తోడ్పాటు అందిచాలని కోరారు.వెంటనే ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి స్పందించి త్వరలో అధికారులు,నాయకులతో కలసి డివిజన్ లోని అన్ని కాలనీలను ప్రజలతో మమేకమే సమస్యలను గుర్తించి వెనువెంటనే చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రసమితి నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి,ఈర్షాద్ ఖాన్,కొంపల్లి రాజు ముదిరాజ్,మారపాక సాయిలు రామచర్ల బలరాం,కొంద్ర రాములు,పల్నాటి కృష్ణయ్య,గూడూరు మోహన్ రెడ్డి,



బబ్బూరి సత్యం గౌడ్,దాస్యం సతీష్ కుమార్,యండి తాహెర్,జిక్కి నర్సింహ్, రాంచందర్, నాగయ్య, పొడిశెట్టి కృష్ణ,కల్వల సంతోష్ ముదిరాజ్,దేవిడ్,పాలమాకుల సురేష్,పొట్ట వినోద్,బైలిక మహేందర్,బాబురావు,దాచేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరిక

**బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకున్న చిన్నడిశర్లపల్లి బీజేపీ,కాంగ్రెస్ పార్టీ 100 మంది కార్యకర్తలు**

**దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న పార్టీ వలసలు**

**నియోజకవర్గంలో యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ : బిఆర్ఎస్ పై పూర్తి భరోసాతో పలు పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నడిశర్లపల్లి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతురాజు వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు వుంగిరి వెంకటయ్య, గోరటి రమేష్,గడ్డం యాదగిరి,విజయ్,సైదులు, పెంటయ్య,గుడ్డల యాదయ్య, వెంకటేష్,శ్రీనాద్, శ్రీశైలం తోపాటు 100మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. కష్టపడే వారికి ప్రతి స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు . బిఆర్ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు.రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దాస్రు నాయక్,నేనావత్ రాంబాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు వస్కుల కృష్ణయ్య, పసునూరి గోవింద్, శంకర్,బోడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్నులు వాటర్ బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేసిన చల్లా నరసింహారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపాలిటీ లోని వెంకటగిరి కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీ లల్లో ఇంటి పన్నులు వాటర్ బిల్లులు అధికంగా వసూలు చేస్తున్న సందర్భంగా పెంచిన పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో రాఘవేందర్ నగర్ కాలనీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అశోక్ మనోహర్ మీర్పేట్ కార్పొరేటర్లు సిద్ధాల శ్రీశైలం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గంగమ్మ, లలితమ్మ, ఉమా ఆనంద్ రెడ్డి,లక్ష్మమ్మ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆల్లా శ్రీనివాస్ రెడ్డి మల్లేష్, గెల్లా సుభాష్ రెడ్డి ఐతరాజు భాస్కర్ తదితరులు పాల్గొనారు



## కల్వకుంట్ల తారక రామారావుకి స్వాగతం పలికిన అనంత రాజు గౌడ్

యాదాద్రి భువనగిరి.. వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలోని ఘట్టుప్పల్ %ఉ% చందూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనుల శ్రీకారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐటీ %ఉ% చేనేత జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కి విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ నల్గొండ జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా ఎస్పీ మర్రిగూడ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జడ్జిల నియామకాలపై.. దిగొచ్చిన కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 6 : హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలపై కేంద్రం ఎట్టకేలకు దిగివచ్చింది. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన 104 మంది పేర్లలో 44 మంది నియామకాలపై 2-3 రోజుల్లో క్లియరెన్స్ లభిస్తుందని అటార్నీ జనరల్ (ఏజీ) ఆర్.వెంకటరమణి శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలియజేశారు. జడ్జిల నియామకాల విషయంలో నిర్దిష్ట గడువులకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని జస్టిస్ ఎస్కే కౌల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకాతో కూడిన ధర్మాసనానికి హామీ ఇచ్చారు. కొలీజియం సిఫారసులను ఆమోదించకుండా కేంద్రం పెండింగ్‌లో పెట్టడంపై దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలతో పాటు సుప్రీంకోర్టుకు ఐదుగురు న్యాయమూర్తుల నియామకంలోనూ జాప్యం చేస్తున్నారని.. జడ్జిల బదిలీలను కూడా ఆమోదించడం లేదని, ఇవన్నీ చూస్తుంటే మూడో పక్షం జోక్యం ఉందని అనుమానాలు కలుగుతున్నాయని కటువుగా వ్యాఖ్యానించింది. దీనిపై అటార్నీ జనరల్ తక్షణమే స్పందించారు. కొలీజియం సిఫారసులను వేగంగా ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. 44 మంది నియామక సిఫారసులను 2-3 రోజుల్లో ఆమోదించి సుప్రీంకోర్టుకు పంపేలా చూస్తానని చెప్పారు. సుప్రీంకోర్టుకు ఐదుగురు జడ్జిల నియామకాల అంశాన్ని మాత్రం కొన్నాళ్లు వాయిదా వేయాలని కోరారు. తన ముందుకు కొంత సమాచారం వచ్చిందని.. దానిపై తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయని.. వ్యక్తిగతంగా వీటిని పరిశీలిస్తున్నానని వెల్లడించారు. 'కొలీజియం సిఫారసులను పెండింగ్‌లో పెట్టడం తప్పుడు సంకేతాలిస్తుంది.



మూడో పక్షం జోక్యం.. లేదంటే ఇతరత్రా కారణాలేవో ఉన్నాయన్న సంకేతాలు వెలువడతాయి. ఇది కొలీజయంకు ఆమోదయోగ్యం కాదు. హైకోర్టులో పది మంది జడ్జిల బదిలీకి కొలీజియం సిఫారసు చేసి 2 నెలలు దాటింది. వీటిని ఆమోదించకపోవడం అభ్యంతరకరం. జాప్యం చేయడానికి ఎలాంటి కారణాలూ లేవు. అలాగే న్యాయమూర్తులుగా సిఫారసు చేసిన 22 మంది పేర్లను కేంద్రం తిప్పిపంపింది. ఇది ఆందోళనకరం. నియామకాలపై అభ్యంతరాలుంటే ప్రభుత్వ అభిప్రాయాలు మాకు పంపవచ్చు. అయితే ఒక పేరును మరోసారి మేం సిఫారసు చేశాక.. నియామకాన్ని ఆపడానికి వీల్లేదు' అని స్పష్టం చేసింది. ఈ 22 మందిలో కొంత మంది పేర్లను మూడు సార్లు కేంద్రానికి పంపామని.. అయినా కేంద్రం తిప్పిపంపిందని ఆక్షేపించింది. ఈ అంశంలో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టాలో కొలీజియం నిర్ణయిస్తుందని.. దీనిపై తామెలాంటి ఆదేశాలూ ఇవ్వడం లేదని తెలిపింది. పేర్లు తిప్పి పంపడాన్ని కేంద్రం ఓ విధానంగా చేసుకుందని పిటిషనర్ల తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అన్నారు. ఆయన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు ధర్మాసనం వ్యాఖ్యానించింది. నియామకాల్లో జాప్యం కారణంగా న్యాయకోవిదులు కొందరు.. జడ్జీలు ఉండేందుకు తామిచ్చిన సమ్మతిని ఉపసంహరించుకుంటున్నారని గుర్తుచేసింది. సీనియారిటీని దెబ్బతీయడం కూడా చూస్తున్నామని.. ఈ పరిస్థితుల్లో రెండో నియామక జాబితాను పంపేందుకు కొలీజియం వెనుకాడే అవకాశాలున్నాయని పేర్కొంది. తదుపరి విచారణను ధర్మాసనం ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదావేసింది.



## పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేలపై పీఎస్‌లో ఫిర్యాదు

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ పార్టీ లోకి మారిన 12 మంది ఎమ్మెల్యేలపై ఫాంహౌస్ లో ఎమ్మెల్యేల కొనుగోలుల పైన సీబీఐ విచారణ జరపాలని కోరుతూ ఈరోజు టీపీసీసీ ఆధ్వర్యంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎ ఐ సి సి మెంబర్ సంపత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లు రవి మాజీ మంత్రి పుష్పలీల , మాజి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మరియు జిల్లాకు సంబందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంచాయతీరాజ్ సెక్రెటరీ సిద్ధిశ్వర్ టిపిసిసి మెంబర్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ టిపిసిసి మెంబర్ వీర్లపల్లి శంకర్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి అంకంగారి వెంకటేష్ గౌడ్ ఈ ఫిర్యాదు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర వస్తువులు పంపిణీ

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈ అశోక్ రెడ్డి, జ్యోతి రెడ్డి, శానిటేషన్ ఇన్సిపెక్టర్ యాదగిరి పాల్గొన్నారు.





## కొడంగల్ లో బీజేపీ జెండా ఎగరటం ఖాయం

### అందెల శ్రీరాములు యాదవ్

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : కొడంగల్ నియోజకవర్గంలో ఈసారి బీజేపీ జెండా ఎగరటం ఖాయం అని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పాలక్ గా మూడ్రోజులుగా నియోజకవర్గం వ్యాప్తంగా తిరుగుతూ 275 బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జులు గ్రామ మండల మున్సిపల్ జిల్లా నాయకులను సమన్వయం చేశారు. ఈనెల 7న బీజేపీ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా ప్రసంగాన్ని సీఎం కేసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతి పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని శ్రీరాములు సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదల పాలిట ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి: సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ లో నివాసం ఉండే పుష్ప కి అనారోగ్య కారణాలవల్ల ఆర్థిక స్తోమత లేక ట్రీట్ మెంట్ కీ ఇబ్బంది పడ్తున్నా విషయం వాళ్ళ కుమారుడు వినయ్ 9 వ డివిజన్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి ద్వారా విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి కీ తెలుపగా 45000 రూపాయలు మంజూరు చేయించి మంత్రి వారి నివాసం లో చెక్కును బాధిత కొడుకు కీ అందజేయడం జరిగింది చెక్ అందుకున్న కుటుంబ సభ్యుడు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి పాల్గొన్నారు

## ఛలో తుక్కుగూడాకు పిలుపునిచ్చిన కొలను శంకర్‌రెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : 7 జనవరి ఉ 9.30 ని" కు "ఛలో తుక్కుగూడా" శ్రీ కళ శ్రీ పంక్షన్ హల్ లో. బిజెపి మహేశ్వరం అసెంబ్లీ బూత్ స్థాయి కార్యకర్తల సదస్సు జరుగుతుందని మాజీ సింగల్ విండో ఛైర్మన్, బిజెపి రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు . బిజెపి అసెంబ్లీ పాలక్ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు కో ఇంచార్జి పొంగులేటిసుధాకరరెడ్డి సమన్వయం తో జరిగే ఈ సదస్సులో బిజెపి జిల్లా అధ్యక్షులు , అసెంబ్లీ కన్వేనర్ అసెంబ్లీలోని రాష్ట్ర, జిల్లా అతిరథ మహారథులు నాయకులు పాల్గొనేదరు కావున బూత్ స్థాయి కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనగలరని కోరారు



## అంగన్వాడీలో చిన్నారులకు అన్న ప్రాసన

వార్త మిర్రర్, చింతపల్లి జనవరి 6: అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలనీ ఐ సి డి ఎస్ సూపరవైజర్ జ్ఞానేశ్వరి అన్నారు. చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలో 6 నెలలు నిండిన చిన్నారులకు శుక్రవారం అన్న ప్రాసన కార్యక్రమాన్ని జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు పాలు, గుడ్లు బాలామృతం, తల్లులకు ఆరోగ్యకరమైన భోజనం తో పాటు సూచనలు సలహాలు ఇస్తూ ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి అవసరమైన పౌష్టికాహారం అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోరిగం జంగయ్య, అంగన్ వాడి టీచర్లు విమలమ్మ, సుగుణమ్మ, శామీమ్ బేగం, అయాలు,ఇదమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు.



## సిఎం సహాయనిధి పేదలకు వరం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 6: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎంపీపీ పి. కృపేష్ సహకారంతో ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన మహ్మద్ నయీముద్దిన్ కు 28,000/-రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బగ్గరాములు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు రియాజుద్దిన్, ఉపసర్పంచ్ భగీరథ,సీనియర్ నాయకులు కృష్ణ, గ్రామ ప్రధానకార్యదర్శి దేవరకొండ మహేష్ పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 6: నూతనంగా ఎంపికైన ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్ రెడ్డి, 14 మంది డైరెక్టర్ లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు మార్కెటింగ్ సేవలు మరింత చేరువ చేయడానికి పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరింత మంచి పేరు తేవడానికి మార్కెట్ కమిటీ సభ్యులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పాశం రవీందర్ గౌడ్, బుట్టి రాములు, మొగిలి పావని, తలారి మల్లేష్, నేనావత్ శంకర్ నాయక్, నారి యాదయ్య, మహమ్మద్ జానీ పాషా, మంగ వెంకటేష్, ఆడాల గణేష్ కాయితి వెంకట్ రెడ్డి, మిర్యాణం కిరణ్ కుమార్, ఎర్రమల్ల శ్రీనివాస్, కిరణప్ప తదితరులు పాల్గొన్నారు.



## స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేసి కనీసం వేతనం ఇవ్వాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న



వార్త మిర్రర్ ఇబ్రహీంపట్నం జనవరి 6: స్కీం వర్కర్లందరిని పర్మినెంట్ చేసి కనీస వేతనం 26వేల ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న డిమాండ్ చేశారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్కీమ్ వర్కర్ల దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద స్కీం వర్కర్లతో శుక్రవారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏలు, సర్వ శిక్ష అభియాన్ తో పాటు 72 స్కీములలో దేశవ్యాప్తంగా ఒక కోటి మంది స్కీం వర్కర్లు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లుగా 40 సంవత్సరాలు పైగా ఈ స్కీం లో పనిచేస్తు ప్రభుత్వ సేవలను గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు అందుబాటులో ఈ కార్మికులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరిలో మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధిక మంది ఉన్నారు. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం, మెడికల్ అండ్ హెల్త్ లో ప్రైవేటీకరణ విధానాల అమలకు అనేక ప్రయత్నాలు చేస్తూ పని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పెంచారు. పని భారానికి అనుగుణంగా వేతనాలు పెంచడం లేదు. స్కీములను ప్రైవేటీకరణ ఆపి, బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి. 2020 నూతన విద్యా విధానం, డిజిటల్ హెల్త్ కమిషన్ ఉపసంహరించుకోవాలి. స్కీం వర్కర్లు అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26వేలు చెల్లించాలి. అందరికీ పెన్షన్ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. రాష్ట్రంలోని వివిధ రకాల స్కీం వర్కర్లకు ఒకే విధమైన సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలి. ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకొని, స్కీం వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు, మున్సిపల్ కన్వీనర్ ఎల్లేశ, యాదగిరి, బాలమణి, పెంటమ్మ, పద్మ, యాదమ్మ, అండాలు, లలిత, కళమ్మ, శిరీష, జయమ్మ, ప్రేమలత, హంసమ్మ, శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బీర్ల అయిలయ్య





యాదాద్రి వార్త మిర్రర్ : ఆత్మకూరు మండలం సింగారం గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఈసందర్భంగా గ్రౌండ్లో కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు.టోర్నమెంట్ నిర్వాహకులు బీర్ల అయిలయ్య కి శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.యువత ఆదర్శంగా ఉంటూ క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని ఈ టోర్నమెంట్లతో క్రీడలను బతికిస్తున్నారని అన్నారు.ఇప్పుడు ఉన్న పరిస్థితి లో సెల్ ఫోన్ తో అన్ని రంగాల్లో ముందుఉన్న ఈ క్రీడలను నిర్వహిచటం ఈ సింగారం గ్రామ యువత ఆదర్శమన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజం కానీ ఈ క్రీడలు శారీర దారుడ్యానికి స్నేహభావం,గ్రామల మధ్య ప్రేమ పెంచుతుందని అన్నారు..ఆప్పటి ప్రభుత్వం ఉన్నప్పుడు పాటశాలలో ప్రత్యేక సమయం క్రీడలకు వుండేదని అన్నారు.యువత ఐక్యమత్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చని అన్నారు.సింగారం గ్రామం ఏర్పాటు చేసిన ఈ టోర్నమేంట్ తో రాష్ట్రంలో, జిల్లా లో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు..యువతకీ ఎప్పుడు ఏ అవసరం ఉన్న నేను ముందు ఉండి మీకోసం కృషి చేస్తానని బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, స్థానిక సర్పంచ్ జామ యాదయ్య, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,ఎంపీటీసీ సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,ఓబిసి సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు దేవరపల్లి ప్రభాకర్ రెడ్డి,పల్సం రాజు,ఎలగందుల శ్రీను,కోరే మల్లేశం అంబటి కిరణ్,విఘ్నేష్,సురేందర్, సుభాష్,కిరణ్,భరత్,పవన్, తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన నరహరి కూతురుకు చదువు కోసం అండగా ఉంటా

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి బిర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం సాదు వెల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు ప్రమాదవశాత్తు మృతి చెందిన జాలిగం నరహరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారి కూతురు చదువు కోసం అండగా ఉంటానని భరోసా ఇచ్చిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బిర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

### జిల్లా బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్



యాదాద్రి వార్తా మిర్రర్ : యాదగిరి పల్లి కి చెందిన మెడబోయిన తిరుమలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 15వేల చెక్కులు టిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్ అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతున్న అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుంది అన్నారు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మూడవ వార్డు అధ్యక్షులు హక్కుల బాల నరసింహ యాదవ్ పాల్గొన్నారు



## నిట్టు మల్లయ్య కుటుంబానికి ఎల్‌ఓసి అందజేత

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 6: రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన నిట్టు మల్లయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల నుండి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆపరేషన్ కోసం ఒక లక్ష యాభై వేల రూపాయలు ఎల్‌ఓసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షులు పి.కృపేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు, పోల్కంపల్లి ఎంపీటీసీ మంగ రవీందర్, నాయకులు మంద సురేష్, నగన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఏదుల అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ ఐలయ్య, బివైఎఫ్ నాయకులు ఎస్ ప్రేమ్ కుమార్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి జడ్పీ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , వైస్ చైర్మన్ ధనావత్ బికు నాయక్ , జిల్లా ప్రజా పరిషత్ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి , డిప్యూటీ సీఈవో బి శ్రీనివాస్ రావు రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అప్పల చంద్రమౌళి , టిఎన్ జీవో ఎస్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు రాంబాబు యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ రచ్చ ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి మరియు తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు



## 119 నియోజకవర్గాల మహా సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేద్దాం: సుదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పాల్గొననున్న 119 నియోజకవర్గాల పోలింగ్ బూత్ స్థాయి మహా సమ్మేళన సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహా సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయాలని జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకులకు కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గట్టు శ్రీకాంత్ రెడ్డి బల్ల శ్రీనివాస్ సోడా రమేష్ శివరాజ్ యాదవ్ పెద్దోజు జగదీష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు



## టీయూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 06 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే - టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) 5వ ప్లీనరీ మహాసభల సంబంధించిన పోస్టర్ శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, అంజుగౌడ్ లతో కలసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు హైదరాబాద్ లోని పటాన్ చెరువు లో గల జీఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఈ మహాసభలు జరగనున్నాయి. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టుల నినాదంతో ప్రారంభమైన స్వరాష్ట్రం సిద్దించిన తరువాత ఉద్యమనాయకులు అల్లం నారాయణ నేతృత్వంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుగా అవతరించి నేడు దేశంలోని పలు రాష్ట్రాల్లో బలంగా ఉన్న ఐ.జే.యు కు అనుసంధానంగా కొనసాగుతున్న తరుణంలో జరుగుతున్న మహాసభల ప్లీనరీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రామ్ గోపాల్, జిల్లా అధ్యక్షుడు షికారి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజు గౌడ్, ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శులు సందుపట్ల రాజేశం,వొద్యాటి ప్రవీణ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ మహ్మద్ సాజీద్ అలీ, ఫిరోజ్ ఉజ్ జామ, బండారి శివకుమార్,తుమ్మన పెల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# స్కీమ్ వర్కర్ల ప్రైవేటీకరణ ఆపాలి

### స్కీమ్ వర్కర్లకు కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి

### సిఐటియు మండల కన్వీనర్ : పోచమోని కృష్ణ



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 6: శుక్రవారం జరిగిన స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మె లో బాగంగా మంచాల మండలం లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొని ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ స్కీమ్ ల ప్రైవేటీకరణ ఆపి కేంద్ర బడ్జెట్ లో బడ్జెట్ ను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న 72 స్కీమ్ లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్ల లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ. 24వేలు ఇవ్వాలని కోరారు. నూతన విద్యా విధానం 2020 డిజిటల్ హెల్త్ మిషన్ ను ఉపసంహరించుకోవాలని చెప్పారు. మనదేశంలో ఆహారం, విద్య, వైద్యం, ఉపాధి తదితర నిత్యవసర సౌకర్యాలను స్కీముల ద్వారా సేవా రూపంలో ప్రజలకు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చినవే ఐసిడిఎస్, ఎండిఎం, ఎన్ హెచ్ ఎం తదితర స్కీములు అని తెలిపారు. సుప్రీంకోర్టు, కాగ్ నివేదిక, యునిసెఫ్ తదితర జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఈ స్కీముల సేవలు బాగున్నాయని స్కీములను ఇంకా బలోపేతం చేయాలని సూచించాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కీం ల, స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ న్నాయి. స్కీముల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదని విమర్శించారు. పైగా ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నది. స్కీముల్లో పనిచేస్తున్న వర్కర్లకు పనిభారానికి అనుగుణంగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా స్కీం వర్కర్ల సమస్యలు పరిశీలించి పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు వైదేవి, వరలక్ష్మి, టీచర్లు, ఆయాలు ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమృత, సంతోష, నవనీత,అమృత,జ్యోతీ,విజయలక్ష్మి , ఆశాలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సంతోషిమాత అమ్మవారి అనుగ్రహం పొందాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి





వార్త మిర్రర్, చింతపల్లి జనవరి 6: చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సంతోషిమాత ఆలయ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంతోషి మాత అనుగ్రహం పొందాలని దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేస్తోందని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు.రాష్ట్రంలోని దేవాలయాలు సీఎం కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నదన్నారు. అనంతరం ఆలయ పాలకవర్గం శాలువాతో కంకణాల వెంకటరెడ్డిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, గొడుకొండ్ల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మల్లోజు జగన్ చారి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్, కొండూరు శ్రీనివాస్,పూల యాదయ్య,అండేకార్ హరి ప్రసాద్, రాచమల్ల కార్తీక్, రత్నాల వేణు,తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సబితా ఇంద్రారెడ్డి






రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన కంటి వెలుగు పై సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మానవత దృక్పథంతో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఈ నెల 18 నుండి ప్రారంభిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రతి గ్రామంలో ప్రతి మున్సిపల్ వార్డుల్లో కార్పొరేషన్ డివిజన్లలో కంటి పరీక్షల క్యాంపులు నిర్వహించి అవసరం ఉన్న వారికి కళ్ళద్దాలు పంపిణీ చేస్తామన్నారు.నిర్వహణ తేదీలు తెలిపేలా రేషన్ షాప్స్ పంచాయతీ ఆఫీసుల వద్ద బోర్డుల ఏర్పాటు వైద్య శాఖ వారు పంచాయతీ మున్సిపల్ ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరు ప్రజాప్ర తినిధులు భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలి.ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సహా స్థానిక సంస్థలు ఇతర ప్రజా ప్రతినిదులందరు ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు.ప్రపంచంలోనే నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి మొదటి దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం విజయవంతం చేసింది 1.54 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసి 50 లక్షల కళ్లద్దాలు ఇవ్వడం జరిగింది. అదే స్ఫూర్తితో రెండో దఫా కంటి వెలుగు ప్రారంభిస్తున్నాం.గ్రామ పంచాయితీ మున్సిపల్ వార్డు కేంద్రంగా క్యాంపుల నిర్వహణ ఉంటుంది. రాష్ట్రంలో అవసరం ఉన్న అందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి పరీక్షల తో పాటు ఉచితంగా మందులు కళ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నాం..ప్రతి కళ్ళ అద్దాల జోడులకు బార్ కోడ్ కూడా పెడుతున్నాం.ఎవరివి వారికే చేరేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం జిల్లాల్లో ప్రభావవంతంగా నిర్వహించేందుకు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు జరుగగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్ లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం కంటి వెలుగు కార్యక్రమంలో గతం కంటే టీమ్ లు పెంచారు. మొదటి సారి 827 బృందాలు పని చేస్తే ఇప్పుడు 1500 బృందాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపులు నిర్వహణ ఉంటుంది మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 8 మంది వైద్య సిబ్బంది ఉంటారు. ఒక అప్టో మెట్రిస్ట్ ఒక సూపర్ వైజర్ ఇద్దరు ఏ ఎన్ ఎం ముగ్గురు ఆశా 1 డీఈవో టీంలో సభ్యులుగా ఉంటారు.రాష్ట్ర ప్రజలందరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తాము. ఇందులో 30 లక్షల రీడింగ్ గ్లాసెస్ 25 లక్షల ప్రిస్క్రిషన్ గ్లాసెస్ ఉంటాయి. కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే అవసరమైన అద్దాలు ఆయా జిల్లాలోకి పంపిణీ చేయడం పూర్తి చేయటం జరిగింది. పరీక్షలు చేసిన నెల రోజుల్లోపే ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేసేలా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అయ్యేలా అందరం కృషి చేద్దాం. ప్రజా ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యం తోనే కార్యక్రమం విజయవంతం అవుతుందని సీఎం కేసీఆర్ ఉద్దేశ్యం కాబట్టి అందరం కలిసి పని చేసి కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేయాలి సోషల్ మీడియా తో పాటు మీడియా ప్రకటనలు ఇవ్వాలి.ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక కన్నకొడుకులాగా ఆలోచించి గొప్ప ఆలోచనతో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ఒక వరం లాంటది.ఈ నెల 18 న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించే కంటి వెలుగు కార్యక్రమం కోసం రంగారెడ్డి జిల్లాలో 80 టీంలను ఏర్పాటు చేస్తున్నాం వీటికి అదనంగా మరో 5 టీంలు కూడా సిద్ధంగా ఉంచాలి.ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి జిల్లా ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.జిల్లాకు ఇప్పటికే 83 వేల 645 రీడింగ్ గ్లాస్ లు జిల్లాకు వచ్చాయన్నారు,మిగతావి కూడా త్వరలో వస్తాయన్నారు.కంటి వెలుగుకు సంభందించి ఈ నెల 9న మండల కార్పొరేషన్ మునిసిపాలిటీల 10 న గ్రామ పంచాయతీ లలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి ప్రభుత్వ విప్ అరికెపుడి గాంధీ మూసి రివర్ బోర్డు చైర్మన్ సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి సురభి వాణీదేవి దయనంద్ గుప్తా ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాలే యాదయ్య ప్రకాష్ గౌడ్ జైపాల్ యాదవ్ గ్రంథాలయ డీసీసీబీ డీసీఎంఎస్ చైర్మన్లు సత్తు వెంకటరమణ రెడ్డి మనోహర్ రెడ్డి కృష్ణారెడ్డి కలెక్టర్ అమోయ్ కుమార్ జిల్లా వైద్యాధికారి వివిధ మునిసిపాలిటీల మేయర్లు చైర్మన్లు మండలాల ఎంపీపీలు జడ్పీటీసీలు మార్కెట్ సొసైటీ రైతు బంధు చైర్మన్లు పాల్గొన్నారు.

# నాగన్‌పల్లి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం: ఎంపీడీవో జయరాం విజయ్





వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 6: ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామపంచాయతీని మండల పరిషత్ పరిషత్ అభివృద్ధి అధికారి జయరాం విజయ్ శుక్రవారం సందర్శించారు. గ్రామపంచాయతీలో సమావేశమై అభివృద్ధికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. రామోజి రావు నిర్మించిన గ్రామపంచాయితిని భవనాన్ని చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. నాగన్ పల్లిలో కమ్యూనిటీ హాల్ , అంగన్‌వాడికేంద్రము, ప్రభుత్వ కార్య లయాలలో ఇంకుడు గుంతలు తప్పని సరిగా ఉండాలని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండేటట్టు చూడాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సోలార్ వాడాలని, ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలను పెంచే బాద్యత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. మొక్కలలో మామిడి,కొబ్బరి, కరివేపాకు, గులాబి, జామ ఇతరత్ర ఉపయోగ పడే మొక్కలను నాటాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడ కూడదని పర్యావరణాన్ని రక్షించాలని, చెత్తను బహిరంగ ప్రదేశాలలో పడవేయకూడదని వెసినచో జరిమాన విధించాలన్నారు. రోడ్డుకు ఇరు వైపులా పూల మొక్కలను పెట్టించాలని సర్పంచ్ జగన్ కు సూచించారు. నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు . చెట్లకు ఎండ తగలకుండా బట్టతో స్మార్ట్ షెడ్ నిర్మించడం అభినందనీయ మన్నారు. రామోజి రావు నిర్మించిన జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో సోలార్ వాడంట పిల్లలు చదుకోవడానికి లైబ్రరి, 20 కంప్యూటర్ పిల్లల కొరకు అందుబాటులో ఉన్నాయి. సైన్స్ ల్యాబ్, విద్యార్థుల డైనింగ్ హాల్ వంటశాలను పరిశీలించడం జరిగినది. విద్యార్థులతో మంచిగా చదువు కోవాలని ఎమైన ఇబ్బందులు సమస్యలు ఉండే మా దృష్టికి తీసుకు రావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగన్ పల్లి సర్పంచ్ ఎర్ర జగన్ , గ్రామ కార్య దర్శి, పీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



## అర్హత కలిగిన జర్నలిస్టులందరికి ఇళ్లు మంజూరు చేయాలి

**టియుడబ్ల్యూజె హెచ్ -143 ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి**

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 06 : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులందరికి డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో టియుడబ్ల్యూజె హెచ్ −143(ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గోగులోత్ రవికి వినతి పత్రం అందజేశారు. వృత్తినే నమ్ముకొని సమాజం కోసం పాటుపడుతున్న అర్హత కలిగిన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు,డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చెయ్యాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె హెచ్ −143(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒడ్యాటి ప్రవీణ్, సందుపట్ల రాజేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మహ్మద్ సాజీద్ అలీ,ఫిరోజ్ ఉజ్ జమ,బండారు శివకుమార్,ఇమ్రాన్,తదితరులు పాల్గొన్నారు..



## సేగ్రేషన్ షేడ్ ను పరిశీలిస్తున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

వార్త మిర్రర్, కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సిగ్రేషన్ షెడ్ లతో ఎంతో ఉపయోగముందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం అన్నారు. శుక్రవారం పట్టణ ప్రగతిలో భాగంగా 2 కోట్ల రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మించిన సెగ్రియేషన్ షన్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం మాట్లాడుతూ పట్టణంలో స్వీకరించిన తడి పొడి చెత్త ను షెడ్ లో వేరుచేసి రైతులకు త్వరలో అందజేస్తామని తెలిపారు. అలాగే ఈ చెట్టు ద్వారా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కౌన్సిలర్ బోజిరెడ్డి, సర్పంచ్ ఎముక జంగయ్య, ఇంజనీర్ శివకృష్ణ, కాంట్రాక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## బహుజన్ సమాజ్ పార్టీ డిండి మండల విస్తృతస్థాయి సమావేశం

డిండి జనవరి 06 వార్త మిర్రర్ : డిండి మండల కేంద్రంలో బి ఎస్ పి పార్టీ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ ఇన్చార్జి రామావత్ రమేష్ నాయక్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలే లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ప్రతి గ్రామంలో కమిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని సూచించడం జరిగింది. సమావేశ అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది..నూతనంగా డిండి మండల అధ్యక్షులుగా ఎలిమినేటి వెంకట్ ద్రావీడు ,సెక్రటరీ కృష్ణవంశీ నాయక్, ట్రెజరర్ వింజమూరి సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారికీ నియామక పత్రాలను అందజేయడం జరిగింది …ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ కొండ లలిత,ముడి లింగామయ్య, మొగులయ్య, శ్రీకాంత్,రాజు, రమేష్,అజయ్, అంజి, శ్యామ్, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్

దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : ఈనెల 8 తేదీన హైదరాబాద్ లో జరిగే టీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ….. జర్నలి స్టుల సమస్యల పరిష్కారానికి అల్లం నారాయణ నాయకత్వంలో టీయూడబ్ల్యూజే యూనియన్ ముందంజలో ఉందని ఆయన పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటుచేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె డివిజన్ నాయకులు, కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, సయ్యద్ పాష, సముద్రాల వేణు, సింగం నారాయణ, బిజిలి లింగం వంగాల రమేష్ చారి, మునిని అంజన్, వాంకునావత్ సుభాష్ నాయక్, బూడిద శ్రీనివాస్ యాదవ్, సంకోజు మని, చిలువేరు శ్రీధర్, ముదిగొండ రాందాస్, మోహినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట దేవాలయ చైర్మన్‌గా తటాకం రమేష్ శర్మ

కీసర,వార్త మిర్రర్,జనవరి 06:తెలంగాణ రాష్ట్రంలోని అతి పురాతన శైవక్షేత్రాల్లో ఒకటైన కేసరిగిరి(కీసరగుట్ట)శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం ఆలయ నూతన చైర్మన్ గా తటాకం రమేష్ శర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరానికి అత్యంత సమీపంలో ఉన్న ఈ క్షేత్రాన్ని అభివృద్ధి పరచి,పర్యాటకంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.దేవాలయ అభివృద్ధిలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. దేవాలయంలో స్వామివారి సన్నిధిలో మహన్యాసక పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం,అర్చన కార్యక్రమాల తదనంతరం చైర్మన్గా తటాకం రమేష్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వంశపారంపర్యంగా దేవాలయ అభివృద్ధిలో తమ కుటుంబం దశాబ్దాల తరబడి కృషి చేస్తూ,భక్తులకు, యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.మహాశివరాత్రి,కార్తీక మాసం,శ్రావణమాసం ప్రత్యేక రోజులలో దేవాలయానికి భక్తుల తాకిడి లక్షల్లో ఉంటుందని అందుకు తగ్గట్టుగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు పాటుపడతామన్నారు.ప్రతి ఒక్కరి సహాయకారంతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రముఖులు,అభిమానులు,రాజకీయ నాయకులు,భక్తులు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన తటకం రమేష్ శర్మను శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.



# పేదల వద్దకే కార్పోరేట్‌స్థాయి వైద్యం

**ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు**

**డయాలిసిస్ మీద తెలంగాణ ప్రభుత్వ ఏటా వంద కోట్లు ఖర్చు**

**డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వం కొండంత అండగా**

**తెలంగాణలో 50 లక్షల డయాలసిస్ సైకిళ్ళు పూర్తి చేసిన ప్రభుత్వం**

**పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో అరోగ్య శ్రీలో అందిస్తున్న ప్రభుత్వం**

**దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**





దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ : పేదల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడం జరుగుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…..ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 3 డయాలిసిస్ కేంద్రాలు ఉంటే 102 కి పెంచడం జరిగింది అని ఆయన తెలిపారు.డయాలిసిస్ మీద తెలంగాణ ప్రభుత్వ ఏటా వంద కోట్లు ఖర్చు చేస్తుంది అని ఆయన అన్నారు.డయాలసిస్ వారికి బస్ పాస్, పింఛన్లు, జీవిత కాల మందులు ఉచితంగా ప్రభుత్వం అందించడం జరిగింది అని ఆయన అన్నారు.డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోంది అని ఆయన తెలిపారు.తెలంగాణలో 50 లక్షల డయాలసిస్ సైకిళ్ళు పూర్తి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.రోగం రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని ఆయన అన్నారు.పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో అరోగ్య శ్రీలో ప్రభుత్వం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.అనంతరం ఆక్సిజన్ ప్లాంట్ ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్ అలీ,కౌన్సిలర్లు వాడిత్య దేవేందర్, పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్,ముడవత్ జయప్రకాష్ నారాయణ,తౌఫిక్ ఖాద్రీ,ఇలియస్,బోద్దుపల్లి కృష్ణ, DCH మాత్రు నాయక్, సూపర్డెంట్ రాములు నాయక్,కుంభం నరేష్,డాక్టర్ల కృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ లాబరేటరీస్ ఆధ్వర్యంలో ధర్మాజీ గూడెం లో ఉచిత పశు వైద్య శిబిరం

చౌటుప్పల్ వార్త మిర్రర్: శుక్రవారం ధర్మోజి గూడెం గ్రామంలో దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్" వారు 'ఉచిత పశు వైద్యశిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిన్నం లావణ్య చేతుల మీదుగా ప్రారంభించినారు. ఆమె చేతుల మీదుగా రైతులకు ఉచిత మందులను అందజేసినారు. చౌటుప్పల్ పశువైద్యశాల అసిస్టంట్ సర్జన్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవులు, గేదేలు, గొర్రె,మేకలకు వైద్య చికిత్సలను చేసి, అవసరమైన వాటికి రైతులకు ఉచిత మందులను అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడతూ 'దివీస్' వారు ఈ శిబిరంను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు చేయూతనందించడం చాలా సంతోషకరమని అన్నారు. రైతులందరూ సద్వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, డివిస్ సి ఎస్ ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, కసాయికృష్ణ, జి. వెంకటేశ్వర్లు ,గ్రామస్తులు, రైతులు, వైద్య సిబ్బంది ఆదితరులు పాల్గొన్నారు.




## జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్‌లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తిచేసిన గాజుల మధు

రంగారెడ్డి రూరల్… వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ లో మెట్టినిల్లుకు వెళ్లిన పుట్టింటిపై మమకారం తగ్గదు.రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావటమే లక్ష్యంగా జరుతున్న పరిణామాలను ప్రజలు స్వాగతిస్తున్నారు.పార్టీ పిలుపు మేరకు రేపు ఉదయం 11 గంటలకు తుక్కుగూడ కోస్గిల మున్సిపాలిటీలో జరిగే జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి. చేశారు మీ కాషాయ సేవకులు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ గాజుల మధు కోరారు





## పేదలకు శ్రీరామరక్ష ఇనగాల

పరకాల : వార్త మిర్రర్ : నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి గ్రామం 5వ వార్డ్ మెంబెర్ మార్కరాజు తల్లి మరణం పట్ల రాయపర్తి ఎంపిటిసి శ్రీలత-మల్లారెడ్డి వారిని పరామర్శించి, దశ దిన కర్మ కు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మారం దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# జనవరి 11న బెంగుళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభ

**ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సింది నూతన తరమే**

**బీజేపీ ప్రభుత్వం మీద అంతిమ యుద్ధం చేద్దాం**

చౌటుప్పల్ వార్త మిర్రర్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం జనవరి 11 వ తేదిన బెంగుళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నామని మాదిగ యువకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండలం నిర్మాణ సదస్సు బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ జాతి రాజీలేని పోరాటం చేస్తున్న పాలకవర్గాలు నమ్మించి మోసం చేస్తున్నాయని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి దారుణంగా ద్రోహం చేసిందన్నారు. బిజెపి చేసిన నమ్మకద్రోహాన్ని మాదిగ ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పే విధంగా జాతిని సిద్ధం చేయాల్సిన బాధ్యత మాదిగ యువతరం మీదనే ఉందని అన్నారు. అందుకోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో మాదిగ యువకులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతిని నిర్మాణపరంగా ఏకం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి బిజెపి ప్రభుత్వం మీద అంతిమ యుద్ధానికి సిద్ధం అవుదామని అన్నారు.అందుకోసం బెంగళూరులో జరిగే సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికాల దేవేందర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ హరీష్ మాదిగ సీనియర్ దళిత నాయకులు బోయ రామచందర్ మాదిగ.ఉదరి నరేష్. ఎర్ర శంకర్ బొడ్డు శ్రవణ్ కుమార్. ఉదరి శ్యాంసుందర్. ఆరుట్ల లింగస్వామి. బోయ శ్రావణ్ కుమార్. భీమనపల్లి శివ బోయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు





## దళిత బంధు
## సాయం చేస్తా: ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నాచారం,వార్త మిర్రర్,జనవరి06:నాచారం డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివసించే రమణ అనే మహిళ కొద్దిరోజుల క్రితం చౌటుప్పల్ లో జరిగిన ప్రమాదంలో తన రెండు కాళ్లు కోల్పోయారు. నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని రమణ పనిచేస్తే కానీ ఇల్లు గడవని పరిస్థితి. ప్రమాదానికి ముందు నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హాస్టల్ లో ఆయాగా పనిచేసేది.ఒక బాబు, ఒక పాప ఉన్నారు.భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.పిల్లల చదువులకు గాని ఇల్లు గడవడానికి గాని తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి శనివారం బాధిత మహిళ కుటుంబానికి వచ్చి పరామర్శించి మనో ధైర్యాన్నిచ్చారు.కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.బాధిత మహిళ దళిత మహిళ అని తెలిసి వారి కుటుంబానికి దళిత బంధు పది లక్షల రూపాయల సహాయాన్ని అందిస్తామని భరోసా ఇస్తూ అప్పటికప్పుడు దళిత బంధు దరఖాస్తు ఫారం ని అందజేశారు.దళిత బంధు పది లక్షల రూపాయలతో మంచి వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందేలా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.బాధిత మహిళకు కృత్రిమ కాళ్లు ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం సి ఐ కిరణ్ కుమార్, సాయిజెన్ శేఖర్,కొత్త రామారావు, ముత్యం రెడ్డి అంజి,రామకృష్ణ,అశోక్,గణేష,నర్సింగ్ రావు, హరిప్రసాద్,కట్టబుచ్చన్న గౌడ్, రఫీక్,యాకి భాను, రవి తదితరులు పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్ట్ నగేష్ ని పరామర్శించిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు మర్రి భరత్ ముదిరాజ్

నల్గొండ, వార్త మిర్రర్: వీడియో జర్నలిస్ట్ గా పనిచేసిన నగేష్ గత కొద్దీ రోజులుగా వెన్నుముక సమస్యతో బాధపడుతు ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ కు చేరుకొని నగేష్ ను పరామర్శించిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు మర్రి భరత్ ముదిరాజ్ , నగేష్ తో మాట్లాడి నేను ఉన్న అని భరోసా కల్పించి ధైర్యంగా ఉండమని హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడటం జరిగింది, అనంతరం నగేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం గా ఉండాలని సూచించారు, నగేష్ కు వెన్నుముక ఆపరేషన్ కు రెండు లక్షలు ఖర్చు అవుతుంది అని తెలిపారు. నగేష్ తల్లిదండ్రులు నిరుపేద కుటుంబం రెక్కడితే గాని డొక్కాడని పరిస్థితి కాబట్టి ఎవరైనా దాతలు పెద్ద మనసు చేసుకొని తమకు తోచిన సహాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు, నగేష్ గూగుల్ పే నెంబర్ 9966758089,9701411857,ఈ మెసేజ్ ను మరింత మందికి షేర్ చేసి ఆర్థిక సహాయం చేసేవిధంగా కృషి చేయగలరని విజ్ఞప్తి

## హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి 7 సంవత్సరాలు జైలు, 6000 వేలుజరిమానా



వార్తా మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 6: కూతురు, అత్తపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్ష రూ. 6,000/ జరిమానా విధించిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం కు చెందిన డబ్బికార్ అనురాధ నల్గొండ జిల్లా చండూరు గ్రామానికి చెందిన డబ్బికార్ మహేందర్ తో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి మేఘన అనే కుమార్తె కూడా ఉంది. వివాహం జరిగిన నాటి నుండి శారీరకంగా, మానసికంగా అనురాధను వేధిస్తున్నాడని గతంలో యాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితురాలు అనురాధ తెలిపింది.దీంతో ఆమె తన కూతురితో కలిసి ఇబ్రహీంపట్నం తల్లిదండ్రుల ఇంట్లో నివాసం ఉంటోంది. అనురాధ లేని సమయంలో భర్త తన అద్దె ఇంటికి మహంకాళి నగర్, ఇబ్రహీంపట్నం వద్దకు వచ్చి ఇంట్లోకి చొరబడి కూతురు మేఘన, అత్త కవిత పై బ్లేడుతో దాడి చేశాడు. మేఘన మెడ, పొట్టపై బ్లేడుతో కోసి హత్య చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం కాగా విషయం గమనించిన మేఘన మేనమామ శేఖర్ అక్కడికి రాగానే అతడిని చూడగానే మహేందర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఇదే విషయాన్ని శేఖర్ అనురాధకు ఫోన్‌లో తెలియజేశాడు. వెంటనే అనురాధ సంఘటనా స్థలానికి వచ్చి మేఘనను ఆసుపత్రిలో చేర్పించారు. జరిగిన సంఘటనలను పరిగణలోకి తీసుకొని తన భర్త డబ్బికర్ మహేందర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. అనురాధ ఫిర్యాదు మేరకు సిఆర్‌సిలో కేసు నమోదు చేశారు. ఆధారాలను సేకరించి, నిందితుడినిఅరెస్టు చేసి, దర్యాప్తు పూర్తయిన తర్వాత ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. శుక్రవారం 6 తేదీ విచారణ సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ముందు నిందితుడు డబ్బికర్ మహేందర్ ను ప్రవేశపెట్టి విచారించి 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 6,000/- జరిమానా విధించడం జరిగింది.

## వీడియో జర్నలిస్ట్ నగేష్ ని పరామర్శించిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు మర్రి భరత్ ముదిరాజ్



నల్గొండ, వార్త మిర్రర్: వీడియో జర్నలిస్ట్ గా పనిచేసిన నగేష్ గత కొద్దీ రోజులుగా వెన్నుముక సమస్యతో బాధపడుతు ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ కు చేరుకొని నగేష్ ను పరామర్శించిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు మర్రి భరత్ ముదిరాజ్ , నగేష్ తో మాట్లాడి నేను ఉన్న అని భరోసా కల్పించి ధైర్యంగా ఉండమని హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడటం జరిగింది, అనంతరం నగేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం గా ఉండాలని సూచించారు, నగేష్ కు వెన్నుముక ఆపరేషన్ కు రెండు లక్షలు ఖర్చు అవుతుంది అని తెలిపారు. నగేష్ తల్లిదండ్రులు నిరుపేద కుటుంబం రెక్కడితే గాని డొక్కాడని పరిస్థితి కాబట్టి ఎవరైనా దాతలు పెద్ద మనసు చేసుకొని తమకు తోచిన సహాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు, నగేష్ గూగుల్ పే నెంబర్ 9966758089,9701411857,ఈ మెసేజ్ ను మరింత మందికి షేర్ చేసి ఆర్థిక సహాయం చేసేవిధంగా కృషి చేయగలరని విజ్ఞప్తి

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ పాఠశాలలు

### నిబంధనలు ఉల్లంఘించి పీజులు వసూళ్లు
### పట్టించుకోని ఉన్నాతాధికారులు
### పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీసీ నేత ఫైర్









పాఠశాలలో నైపుణ్యం పొందిన ఉపాధ్యాయులు ఉండరు... పాఠశాలలకు గుర్తింపు అంతంత మాత్రమే... విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం ఉండదు... పిఈటి ఉన్న నామమాత్రంగా కనిపిస్తాడు, కానీ ఆటలు ఉండవు.... కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోని ప్రైవేట్ పాఠశాల ల యజమాన్యం కూడా నిబంధనలను ఉల్లంఘించి విద్యార్థుల నుండి అందిన కాడికి ఫీజులను దండుకుంటున్నారు... ఇదే కోవలోకి హైదరాబాద్ రామ్ నగర్ లో నడుస్తున్న ద మదర్స్ హై స్కూల్. ఫీజులు చెల్లించలేదని చిన్నపాటి కారణంతో విద్యార్థులను హాల్ టికెట్ ఇవ్వకుండా అవమానపరచడంతోపాటు బయట నిలబెట్టడం విడ్డూరం. ప్రవేట్ పాఠశాలలో 27% బిలో పవర్టీ లైన్ ఉన్న విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో సీటు ఇవ్వాలని నిబంధన ఉన్న అవేమీ పట్టించుకోకుండా వారి నుండి కూడా ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడం శోచనీయం . ఇవన్నీ తెలిసిన కూడా ఎంఈఓ స్తాయి నుండి డైరెక్టర్ వరకు జేబులు నింపుకొని కళ్ళు ఉండి చూడలేని కబోదుల ఉండడం ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణి, లాలుచితనానికి నిదర్శనం. అభం శుభం తెలియని విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు పరీక్ష రాయకుండా ,హాల్ టికెట్ ఇవ్వకుండా అవమానపరిచిన దా మదర్స్ హై స్కూల్ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు పోలేపల్లి ప్రశాంత్ డిమాండ్ చేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే పాఠశాల ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతానని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉలగించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నిబంధనలను ఉల్లంఘించి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం పట్టించుకోకపోవడం వల్లే ప్రైవేటు పాఠశాల నిర్వాహకులకు ఆడింది ఆట పాడిన పాటగా మారిందన్నారు ప్రైవేటు పాఠశాలలపై డేగ కన్ను వేసి నిరుపేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రశాంత్ కోరారు.

# శరవేగంగా అభివృద్ధి పనులు

**అందమైన పట్టణం గా చండూరు అభివృద్ధి.....**

**రాష్ట్ర పురపాలన,పట్టణ అభివృద్ధి,పరిశ్రమలు,చేనేత,జౌళి శాఖామత్రి కె.తారక రామారావు**

**చండూరు పట్టణం లో 40 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శంఖు స్థాపన**





చండూరు వార్తమిర్రర్ : రాబోయే నాలుగైదు నెలల్లో అభివృద్ధి కార్యక్రమాలతో అందమైన చండూర్ పట్టణం గా చేస్తామని రాష్ట్ర పురపాలన, పట్టణ అభివృద్ధి,పరిశ్రమలు,చేనేత,జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం మంత్రి చండూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. 30 కోట్ల రూపాయలతో నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు, రెండు కోట్ల 50 లక్షలతో మురికి కాలువల నిర్మాణానికి, మూడు కోట్ల రూపాయలతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రెండు కోట్లతో నిర్మించే నూతన పురపాలక సంఘ భవన నిర్మాణ పనులకు, రెండు కోట్ల రూపాయలతో నిర్మించే సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు, 50 లక్షల రూపాయలతో నిర్మించే మున్సిపల్ వాణిజ్య సముదాయ నూతన భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, గత డిసెంబర్ 1న మునుగోడులో మున్సిపల్, పంచాయతీ రాజ్, రోడ్లు, నీటిపారుదల, విద్యుత్,గృహ నిర్మాణ శాఖల కు సంబందించి మంత్రులు, అధికారులతో చర్చించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రణాళిక రూపొందించి అందు లో భాగంగా ఈరోజు చండూరులో 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా చండూరులో మెయిన్ రోడ్డు,మీడియన్, నిర్మాణ పనులతో చక్కటి పచ్చదనం, లైటింగ్ పరిశుభ్రమైన వాతావరణంతో చండూర్ పట్టణం అందంగా మారుతుందని, రాబోయే నాలుగైదు నెలల్లో అందమైన చండూరు పట్టణం గా రూపొందించ నున్నట్లు ఆయన అన్నారు. చండూరులో చక్కటి వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ ను రెండు కోట్ల 50 లక్షలతో పూర్తి చేసి సవ్యమైన వసతితో సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అలాగే చిరు వ్యాపారులకు 50 లక్షల రూపాయలతో మున్సిపల్ కాంప్లెక్స్ పూర్తి చేయ నున్నట్లు, రెండు కోట్ల రూపాయలతో పురపాలక కార్యవర్గం నూతన భవనం శంకుస్థాపన చేసుకున్నామని, పనులను వేగంగా చేపట్టి త్వరగా పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. 8 కోట్ల 91 లక్షల 75 వేల రూ. ల తో గట్టుప్పల్, తేరటిపల్లి చేనేత క్లస్టర్లకు ఈ రోజు శంకుస్థాపన చేసుకున్నామని, ఈరోజు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి జిల్లా ల మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేస్తున్నామని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు, గతంలో నల్లగొండ గోసపడ్డ జిల్లా అని, తాగునీరు లేక ఫ్లోరోసిస్ నీటితో బొక్కలు వంకరపోయాయని, గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో తెలంగాణ సాధించుకున్నాక మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరోసిన్ రక్కసిని తరిమేసామని, 65 ఏళ్ల పరిస్థితికి, పరిష్కారానికి మార్గం కనుక్కున్నామని, ఇంటి ముందరే నల్లా పెట్టి ఆడబిడ్డల కష్టాలను దూరం చేయడం జరిగిందని అన్నారు. శివన్నగూడెం,లక్ష్మణా పురం రిజర్వాయర్ల ద్వారా సాగునీటి వసతి కల్పిస్తామని తెలిపారు. చండూరులో ఇంకా ఏమైనా అసంపూర్తి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. పేదవారి పట్ల గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేని విధంగా గతం లో ఉన్న 29 లక్షల పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం బీడీ, నేత, గీత, ఒంటరి మహిళ, వికలాంగులు, వృద్ధులు అందరికి అండగా ఉంటూ ఆసరా పెన్షన్లతో నేడు రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు కల్పించి వారి లబ్ది చేకూర్చడం జరిగిందని అన్నారు.గతం లో సంవత్సరం కు 800 కోట్లు ఖర్చు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం కు 11 వేల కోట్ల రూపాయలు పెన్షన్లకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే సంస్కారవంతమైన ఆలోచనలతో ఆడపిల్లల పెళ్ళిల కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఒక లక్షా 116 రూపాయలు, ఆసుపత్రిలో డెలివరీ కాగానే మహిళలకు 13 వేల రూపాయలు, కెసిఆర్ కిట్లు అందించి ఆర్థిక మనోబలం చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు చండూరు నుండి కొండమల్లేపల్లి వరకు గల రోడ్డును 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. చండూరు అభివృద్ధిలో భాగంగా ఈరోజు చేసిన శంకుస్థాపన పనులను దగ్గర ఉండి పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు మంత్రి సూచించారు.



## బీసీలంతా ఒకే కులం
## స్వేదాన్ని దేశానికి దారపోస్తున్న శ్రామికులం: దాసు సురేశ్

హన్మకొండ వార్తమిర్రర్ : బీసీలంతా ఒకే కులమని , ఉత్పత్తి,సేవా ,శ్రామిక కులాల సాధికారత,అధికారంలో వారికీ సమాన వాటానే మా నినాదమని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ తెలిపారు. దాసు సురేశ్ జన్మదినాన్ని తెలుగు రాష్ట్రాలలో బీసీలు ఘనంగా నిర్వహించారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తూ,బీసీ రాజ్యాధికారమే తన ఊపిరిగా బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే ధ్యేయంగా నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి దాసు సురేశ్ అని తన జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖ నాయకులు కొనియాడారు. శుక్రవారం సాయంత్రం కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్ వద్ద బీసీ దళిత నాయకులు , విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు.. అనంతరం కే యూ ముఖ్య నాయకుల అభిప్రాయాలు, బలహీన వర్గాలకు విద్య ఉద్యోగ రంగాలలో జరుగుతున్న వివక్షను తెలుసుకున్నారు.. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ నేడు తెలంగాణలో, దేశంలో సామాజిక మార్పు రావాలంటే బీసీ లు అధికారం చేపట్టాల్సిందేనన్నారు. , ప్రభుత్వాలు ఎర చూపే ఆత్మ గౌరవ భవనాలు కాకుండా బీసీలకు పాలించే ప్రగతి భవన్లో వాటా కావాల న్నారు.. ఏ పని చేపట్టినా అందులో ప్రావీణ్యతను ప్రదర్శించే బీసీలు ప్రజలను పాలించే విషయంలో మాత్రం నిరాసక్తతగా ఉండటమే నేటి దేశ ,సమాజ వెనుకబాటుతనానికి , అసమానతలకు, ఆర్థిక అసమతుల్యతకు అసలు కారణమన్నారు.. సామాజిక మార్పును బీసీల రాజ్యాధికారంతో అవలీలగా సాధించవచ్చని, ఈ లక్ష్య సాధనలో ప్రముఖ నాయకు లందరినీ కూడగట్టి పకడ్బంధీగా నిర్విరామంగా కృషి చేసి లక్ష్యాన్ని ముద్దాడతామన్నారు.. అందుకు గడచిన 75 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉంచబడుతున్న వర్గాలు ఏకమవ్వాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఆడెపు నగేష్ నేత, కిషోర్, చాపర్తి కుమార్ గాడ్గే, ఊరుగొండ శివ, పొరండ్ల వేణు, ఆలేటి రాజు,చందనాల రాజు,దాసరి రాకేష్, పల్నాటి నరేష్, మంద వీరస్వామి, కొమ్మరాజు ప్రశాంత్,పాక శ్రీను,పడాల రాజు,ప్రశాంత్,రాకేష్ పాల్గొన్నారు.



## ఐటి,మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ కి ఫిర్యాదు చేసిన ముజావర్ (ముతావల్లి)మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ సైదా

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ జనవరి 6వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాచీన స్థలాలను (పీర్లచావిడిలను) రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు భక్షించే విధంగా తయారయ్యారని గతంలో ముఖ్యమంత్రి కే.సి.ఆర్, మైనారిటీ సంక్షేమ మంత్రి మహమూద్ అలీ కి మరియు జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. అయినా నేటి వరకు వక్ఫ్ బోర్డ్ ఆస్తులు వాటికి సంబంధించిన మాన్యాలను పరిరక్షించలేదని సంబంధిత కలెక్టర్ ఆర్డీఓ మరియు తహశీల్దార్ కి విన్నవించుకున్నా మాకెటువంటి సంబంధంలేదని చేతులు దులుపుకుంటున్నారుని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ఇచ్చిన హామీలు అమలు పరిచే విధంగా వక్ఫ్ ఆస్తులను కాపాడుతూ, వాటిని రక్షించుటకై వక్ఫ్ బోర్డ్ ద్వారా గుర్తించబడిన ముజావర్ (ముతావల్లి)లను అధికారికంగా నియమించి వారికి గౌరవవేతనం ఇవ్వాల్సిందిగా మరియు హిందూ ముస్లింలు ఐక్యంగా కలిసిమెలిసి ఆనందంగా మరియు ఘనంగా జరుపుకునే పండగ పీర్లపండగ అలాంటి పండగకు కేవలం హైదారాబాద్ లో మాత్రమే నిధులు మంజూరు చేస్తున్నారు అలాకాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రమంతటా ఈ పీర్ల పండగ జరుపుకునే విధంగా నిధులు మంజూరుచేసి తెలంగాణ సంస్కృతిని కాపాడగలరని మంత్రి కేటీఆర్ కు మెయిల్, ఫ్యాక్స్ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని ముజావర్ (ముతావల్లి) మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ సైదా తెలిపారు గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 549 పీర్లచావిడిలు ఉండేవని చాలా చోట్ల అవి శిధిలావస్థకు చేరగా, మరికొన్ని కబ్జాలకు గురై ఇప్పుడు కేవలం 180 పీర్లచావిడిలు మాత్రమే ఉన్నాయి. శిధిలావస్థకు చేరిన వాటి స్థానంలో నూతన పీర్లచావిడిలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, కబ్జాలకు గురైన వాటిని రక్షించి స్థానిక ముజావర్ల ఆధీనంలో ఉండే విధంగా సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయగలరని పీర్ల ముజావర్లకు ప్రభుత్వ పరంగా న్యాయం చెయ్యాలని వారు కోరారు.

## కాంతి ఫార్మా లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అనుమతి రద్దు చేయాలని మంత్రి కేటీఆర్‌కు పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్ వినతి పత్రం అందజేత

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల పుట్టపాక గ్రామ శివారు ప్రాంతంలో కాంతి ఫార్మా లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి కంపెనీ మంజూరు చేయించుకున్నారు. యొక్క కంపెనీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ యొక్క ఫార్మా కంపెనీ వలన మ గ్రామంలోని పరిసర ప్రాంతంలో భూమి విష తుల్యమయి పంటలు పండించేందుకు వీలు లేకుండా నష్టం జరుగుబోతున్నది. యొక్క పరిసర ప్రాంతాల్లో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నందున వారు తయారుచేసే చేనేత వస్త్రాలకు రంగులు అద్దాకమునకు నీరు కలుషితమై, ఆ యొక్క నీటిని ఉపయోగించుకోలేక తీవ్ర నష్టం జరుగుతుంది. అదేవిధంగా వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు అనారోగ్య బారిన పడి ప్రజల మనుగడకు ప్రశ్నార్థకంగా తయారు అవుతున్నది. ఈ యొక్క రాబోయే విపత్కర పరిస్థితులను పరిగణలోకి తీసుకొని 6- 4 -2020 న గ్రామసభ ద్వారా కాంతి లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ ని వ్యతిరేకిస్తున్నట్టు తీర్మానం చేశాము. ఈ కంపెనీఅనుమతులు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చాము. ఇచ్చిన నిర్మాణ పనులు ఆపలే పుట్టపాక గ్రామ జనాభా దుష్టులు పెట్టుకొని ఈ యొక్క కంపెనీ అనుమతులు రద్దు చేయాలని మంత్రి కేటీఆర్ కు సర్పంచ్ సామల భాస్కర్ వినతి పత్రం అందజేశారు.

## పుట్టపాక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి డాక్టర్ ని నియమించాలి

### మంత్రి కేటీఆర్ కి సర్పంచ్ సామల భాస్కర్ వినతి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల పుట్టపాక గ్రామంలో సుమారు 6000 మంది జనాభా ఉన్నారు. ఇందులో 50% పైగా చేనేత కార్మికులు చేనేత వస్తువులు తయారు చేయుటకు రంగులు ఆద్దకంలో తరచు రసాయనాలు వాడడం వలన ఆరోగ్య సమస్యలతో అనునిత్యం హాస్పిటల్ కు వెళ్ళవలసిన ఆవశ్యకత ఏర్పడుతున్నది. వీరితోపాటు గ్రామంలో అనేక రకల వృత్తిదారులు, రైతులు తరచూ వివిధ కారణాల వలన హాస్పిటల్ కు వెళ్ళుటకు దగ్గరలో ఎలాంటి హాస్పిటల్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మా గ్రామంలో సుమారు 25 సంవత్సరాల క్రితం ఆరోగ్య ఉపకేంద్రం ను నిర్మించారు.కాని ఇప్పటివరకు ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్ ను నియమించడం లేదు, తక్షణమే ఆరోగ్యప కేంద్రానికి డాక్టర్ నియమించగలరని, మంత్రి కేటీఆర్ ని సర్పంచ్ సామల భాస్కర్ కోరారు.

## హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్ కు వినతి

### జియో ట్యాగ్ లేని చేనేతలకు జియో ట్యాగ్ చేయాలి: సర్పంచ్ సామల భాస్కర్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల పుట్టపాక గ్రామం చేనేతకు పెట్టింది పేరు. గ్రామ జనాభా లో సుమారు 47% ప్రజలు చేనేత కార్మికులు ఉన్నారు. పద్మశాలి చేనేత కార్మికులు 1800 మంది ఉన్నారు. మీరందరూ జీవనాధారం చేనేత వృత్తి మాత్రమే. గ్రామంలో చేనేత కార్మికులకు తయారైన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం లేక, సరియైన గిట్టుబాటు ధరలు లేకుండా ఉన్నందున జీవనభారం అది క్లిష్టంగా ఉన్నది. వీరిలో 557 మంది చేనేత కార్మికులకు మగ్గమునకు జియో ట్యాగ్ గుర్తింపు ఉన్నది. మగ్గం నాకు జియో ట్యాగ్ గుర్తింపు లేని వారు ఎందరో ఉన్నారు. వారి మగ్గమునకు జియో ట్యాగ్ చేయించగలరు. చేనేత కార్మికుల జీవన శైలికి నూతన ఉరవడి కిన్నాంది పలుకుతూ మునుగోడు నియోజకవర్గం లో తమరు నూతన బ్లాక్ లెవెల్ హ్యాండ్లూమ్ క్లస్టర్లను మంజూరు చేయగలరని, కేటీఆర్ కు సర్పంచ్ సామల భాస్కర్ వినతి పత్రం అందజేశారు.

## రాచకొండ మెట్ల బావి పూడిక పనులు పరిశీలించిన రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: రాచకొండ లోని మెట్ల బావి పూడికతీత పనులు చురుకుగా సాగుతున్నాయి. గత పది రోజులుగా మెట్ల బావిలో నీటిని తోడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పురాతన మెట్ల బావిల పూడికతీత పనులలో భాగంగా రాచకొండ లోని పురాతన మెట్ల బావిని బాగు చేస్తున్నారు. 15 రోజుల క్రితం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి ఆధ్వర్యంలో అధికారులు రాచకొండలోని మెట్ల బావిని పరిశీలించారు. చుట్టుప్రక్కల ఉన్న పురాతన దేవాలయాలను సందర్శించారు. 30 లక్షల రూపాయలను ఈ మెట్ల బావి పూడికతీత పనులకు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ సత్పతి లు తెలిపారు. అందులో భాగంగానే గత పది రోజులుగా బావిలోని నీటిని తోడేస్తున్నారు. నీటిని తోడి పనులను చేపట్టే కార్యక్రమం జరుగుతున్నది. రాజప్ప కమిటీ అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, సభ్యులు కేశెట్టి దశరథ, భీమనపల్లి గాలయ్య, వంశీ నాయక్ తదితరులు పనులను పరిశీలించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మండలం రాముంతల గ్రామపంచాయతీ కోనాపూర్ గెట్ తండాకు చెందిన మేఘవత్ నీలా W/o లక్ష్మణ్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 20,000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గసూచన మేరకు అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ చెక్కును అదించడం జరిగింది. తోట గిరి యాదవ్ మాట్లాడుతూ బీఆరెఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఏదో ఒక రూపంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ చందు, వంకేశ్వరం భీమయ్య, నరేందర్ నాయక్, తోట కృష్ణ, కాలే విక్రమ్, కంబాలపల్లి అల్లాజీ, సురేష్, శ్రావణ్, జంతుక గిరి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలంతా ఒకే కులం.. స్వేదాన్ని దేశానికి దారపోస్తున్న శ్రామికులం

### దాసు సురేశ్

### రెండు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో ఘనంగా బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ జన్మదిన వేడుకలు



హన్మకొండ వార్త మిర్రర్ : బీసీలంతా ఒకే కులమని , ఉత్పత్తి,సేవా ,శ్రామిక కులాల సాధికారత,అధికారంలో వారికీ సమాన వాటానే మా నినాదమని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ తెలిపారు . దాసు సురేశ్ జన్మదినాన్ని తెలుగు రాష్ట్రాలలో బీసీలు ఘనంగా నిర్వహించారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తూ,బీసీ రాజ్యాధికారమే తన ఊపిరిగా బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే ధ్యేయంగా నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి దాసు సురేశ్ అని తన జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖ నాయకులు కొనియాడారు. శుక్రవారం సాయంత్రం కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్ వద్ద బీసీ దళిత నాయకులు , విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు.. అనంతరం కే యూ ముఖ్య నాయకుల అభిప్రాయాలు, బలహీన వర్గాలకు విద్య ఉద్యోగ రంగాలలో జరుగుతున్న వివక్షను తెలుసుకున్నారు.. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ నేడు తెలంగాణలో, దేశంలో సామాజిక మార్పు రావాలంటే బీసీ లు అధికారం చేపట్టాల్సిందేనన్నారు. , ప్రభుత్వాలు ఎర చూపే ఆత్మ గౌరవ భవనాలు కాకుండా బీసీలకు పాలించే ప్రగతి భవన్లో వాటా కావాలన్నారు. ఏ పని చేపట్టినా అందులో ప్రావీణ్యతను ప్రదర్శించే బీసీలు ప్రజలను పాలించే విషయంలో మాత్రం నిరాసక్తతగా ఉండటమే నేటి దేశ ,సమాజ వెనుకబాటుతనానికి , అసమానతలకు, ఆర్థిక అసమతుల్యతకు అసలు కారణమన్నారు. సామాజిక మార్పును బీసీల రాజ్యాధికారంతో అవలీలగా సాధించవచ్చని, ఈ లక్ష్య సాధనలో ప్రముఖ నాయకులందరినీ కూడగట్టి పకడ్బంధీగా నిర్విరామంగా కృషి చేసి లక్ష్యాన్ని ముద్దాడతామన్నారు..అందుకు గడచిన 75 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉంచబడుతున్న వర్గాలు ఏకమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు నగేష్ నేత, కిషోర్, చాపర్తి కుమార్ గాడ్గే, ఊరుగొండ శివ, పొరండ్ల వేణు, ఆలేటి రాజు,చందనాల రాజు,దాసరి రాకేష్, పల్నాటి నరేష్, మంద వీరస్వామి, కొమ్మరాజు ప్రశాంత్,పాక శ్రీను,పడాల రాజు,ప్రశాంత్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగిళ్ల పాఠశాలలో మంచినీటి బోరు వేపిచ్చిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్



మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నాగిళ్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మంచినీటి ఇబ్బంది ఉంది అని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది వెంబడి స్పందించిన జడ్పిటిసి నా యొక్క ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మీ పాఠశాలలో బోరు వేయిస్తానని మాట ఇచ్చి ఈరోజు పాఠశాలలో బోరు వేయిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లావణ్య ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాటు మహేష్ వడ్డేమోని శేఖర్ మల్లేష్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్తులు మాట్లాడుతూ మా పాఠశాలలో బోరు వేయించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు కల్వకుర్తి నియోజకవర్గం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మిత్రమండలి

# రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతుకు తేడా లేదు: విద్యార్థి సంఘాలు

### వినూత్నంగా దున్నపోతుకు వినతిపత్రం



ఉప్పల్,వార్త మిర్రర్,జనవరి 06:రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతుకు తేడా లేదని ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి విద్యార్థి సంఘాలు విమర్శించారు. (ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ,వైజెఎస్,తెలుగు యువత,ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ,పీడీఎస్యూ,టీఎన్ఎస్ఎఫ్ యువజన, విద్యార్థి సంఘాల)ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐక్య కార్యాచరణ సమితి నిర్ణయంలో భాగంగా ఓయూ పరిధిలోని హబ్సిగూడా లో "మా గోడు వినండి టీఎస్ఎల్పీఆర్బీ బోర్డ్ ఛైర్మన్ గారు" అంటూ వినూత్నంగా దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చారు. 600/800 పరుగు పందెంలో ఉతీర్ణత సాధించిన ఎస్ ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులందరికి మెయిన్స్ పరీక్ష అవకాశం కల్పించాలి,ప్రిలిమ్స్ ప్రాథమిక మల్టీపుల్ పరీక్షలో తప్పుగా వచ్చిన 7 ప్రశ్నలకు మార్కులు కలపాలి,ప్రిలిమ్స్ పరీక్షలలో తప్పుగా వచ్చిన ప్రశ్నలన్నింటికీ మార్కులను కలపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వలీ ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర(ఏ ఐ వై ఎఫ్)సలీం పాషా(యువజన జన సమితి)రెహ్మాన్,ఉదయ్,సతీష్ కుమార్(ఏఐఎస్ఎఫ్)అశోక్ రెడ్డి(ఎస్ఎఫ్ఐ)శివానంద్ (టీఎన్ఎస్ఎఫ్)అరుణ్ కుమార్(విద్యార్థి జన సమితి) రాష్ట్ర బాధ్యులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్ష విభాగాలలో జరిగిన నష్టంపై న్యాయం చేయాలని అధికారులు,మంత్రులను కలిసి అభ్యర్థించినా పట్టించుకోలేదని,కనీసం సమీక్ష సమావేశం కూడా జరపలేదని,మొద్దు నిద్రలో పయనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనువింపు కలగాలని దున్నపోతుకు వినతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.ఎన్నో ఆకాంక్షలతో పోలీసు ఉద్యోగాలను సాధించాలనే అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు అన్నారు.టీఎస్ఎల్పీఆర్బీ బోర్డ్ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలతోనే అభ్యర్థులకు నష్టం జరుగుతుందని,ఛైర్మన్ ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నెల 9వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఎస్ ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.




# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ నాగేశ్వరరావు

దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ : యువత సమాజంలో సేవా రంగాన్ని అలవర్చుకొని సామాజికంగా ముందుకు వెళ్లాలని దేవరకొండ డి.ఎస్.పి నాగేశ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ కెవి కార్యదర్శి ఏరా రాజు దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి దుర్గేష్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ డి.ఎస్.పి కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ను డిఎస్పీతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కష్టించి పనిచేసి నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి టీఆర్ఎస్ కె.వి ఎదగాలని ఆయన తెలిపారు ప్రస్తుతం యువత నూతన ఆలోచన విధానాలతో వ్యాపార రంగంలో మంచి విజయాలు సాధిస్తున్నారని ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా వారికి ఈ నూతన సంవత్సరం అన్ని శుభాలు కలగాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సైదులు కార్యదర్శి గూగుల్ యాదయ్య తిరుమల కొండలు లక్ష్మణ్ దావత్ పెల్లి యాదయ్య రామయ్య బొడ్డుపల్లి సత్యం సలహాదారుడు లక్ష్మణ్ సహాయ కార్యదర్శి వీరేశం పీఏ పల్లి ఇంచార్జి శేఖర్ పీఏ పల్లి కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కొర్ర తండాకు చెందిన రతన్ కి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 1,00,000/- రూపాయల చెక్కును అందచేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు అనంతరం సాగర్ రోడ్ శ్రీ కన్వెన్షన్లో అమనగల్ పట్టణం కండే సత్యం మనవడి తొట్టెల (ఉయ్యాల) వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ మాడుగుల వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ నాగిళ్ళ సర్పంచ్ రమేష్, రైతు అధ్యక్షులు రాజు రెడ్డి ఖానాపూర్ ఎంపిటిసి సరిత గణేష్ తదితరులు పాల్గొన్నారు

## జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేసిన గాజుల మధు



రంగారెడ్డి రూరల్, వార్తమిర్రర్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ లో మెట్టినిల్లుకు వెళ్లిన పుట్టింటిపై మమకారం తగ్గదు.రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావటమే లక్ష్యంగా జరుతున్న పరిణామాలను ప్రజలు స్వాగతిస్తున్నారు.పార్టీ పిలుపు మేరకు రేపు ఉదయం 11 గంటలకు తుక్కుగూడ కోస్గిల మున్సిపాలిటీలో జరిగే జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి. చేశారు మీ కాషాయ సేవకులు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ గాజుల మధు కోరారు



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు నడికుడ మండలం వరికోల్ గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికసాయాన్ని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అందజేశారు. ఇటీవల వరుకోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమ కుంట్ల రాజయ్య , దొగ్గల రాయపోశు మరణించగా. ఈ విషయాన్ని ఇనగాల కు చెప్పడంతో వెంటనే స్పందించి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ చెక్ లను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధానకార్యదర్శి డాక్టర్ మలహల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత-మల్లారెడ్డి, వరికోల్ గ్రామకమిటీ అధ్యక్షులు డా.దేవ్ రమేష్ , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఐఏఎస్ బాలలత

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### పట్టుదలతో ప్రయత్నం చేసి విజయాన్ని సాధించాలి ఐఏఎస్ బాలలత

### యువతి యువకులకు ఎల్లవేళలా అండగా ఉంటా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి








ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో గల ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయం నందు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహకారంతో పి జె ఆర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ సెంట ను ఐఏఎస్ బాలలత కలిసి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఎస్సై ,కానిస్టేబుల్ మెయిన్స్ ఎగ్జామ్స్ తోపాటు గ్రూప్4 , ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్, వంటి పలు ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కసి, పట్టుదలతో చదివి ఉద్యోగాలు సంపాదించుకుని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఐఏఎస్ బాలలత అన్నారు.అదేవిధంగా ఈ గ్రామీణ ప్రాంతాలలో కూడా మీ అందరికీ ఇంత మంచి అవకాశాన్ని కల్పించి సహకరిస్తున్న రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సందర్భంగా చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుంది అందుకే ఈ ప్రాంత నిరుద్యోగ యువకుల ఉపయోగార్థం ఈ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి సుమారుగా రెండువేల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ యువకుల జీవితాలలో వెలుగులు నింపడానికి కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి జె ఆర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు జగదీశ్ రెడ్డి, లింగన్న ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్పిటిసి దశరథ్ నాయక్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం రేణిగుంట తండాలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ క్రీడలు ప్రతి మానవునికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని గ్రామనాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఆటలు మనిషి యొక్క శారీరక, మానసిక అలసటను తీర్చడానికి దోహదపడతాయని తెలిపారు. ఈరోజు కడ్తాల్ మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెక్కల్ కుంట తండా గ్రామపంచాయతీ స్థానిక యువకులు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను జడ్పిటిసి స్థానిక నాయకులతో కలిసి టోర్నమెంట్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి మంజుల చంద్రమౌళి సర్పంచ్ కమ్లి బిచ్చ నాయక్ విలేజ్ సెక్రెటరీ రాఘవేందర్ నాయకులు శ్రీశైలం శ్రీను యువకుల పవన్ కుమార్ అమర్ సింగ్ హనుమ స్వామి దాసు నాయకులు తదితరులు యువకులు పాల్గొన్నారు



## టాలెంట్ టెస్ట్‌లో డివిజన్ లెవల్‌లో ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ అందజేత : ఏఐఏస్ఏస్

కొండ మల్లేపల్లి జనవరి 06 వార్త మిర్రర్ : స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం నాడు క్రాంతి డిగ్రీ కళాశాల లో ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీసు (ఏఐఏస్ఏస్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ టాలెంట్ టెస్ట్ లో డివిజన్ లెవల్ లో ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ అందజేసిన ఏఐఏస్ఏస్ వ్యవస్థాపక అధ్యక్షులు రామవత్ సేవ నాయక్. ఈ కార్యక్రమంలో ఏఐఏస్ఏస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర. నాగేష్ ,రాజు నాయక్, ఏకుల సురేష్, రామవత్ రమేష్,చింతపల్లి సతీష్ గౌడ్,సందీప్ , ఎండీ.ఖదీర్, ప్రసాద్, సాయిరాం, బన్నీ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి కార్యకర్తల మహా సమ్మేళనం: కర్నాటి సురేష్




దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ఈనెల 7వ తేదీన జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వర్చువల్ గా నిర్వహిస్తున్న అసెంబ్లీ స్థాయి బూత్ కమిటీ, కార్యకర్తల మహా సమ్మేళనంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న బూత్ స్థాయి కార్యకర్తల మహా సమ్మేళనం ను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం 7 జనవరి 2023న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీల వారీగా బూత్ కమిటీలతో జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వర్చువల్ సమావేశం నిర్వహిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో కి రావడానికి భూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు ఆ పై స్థాయి నాయకులు, కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని రేపు జరగబోయే సమావేశానికి అన్ని స్థాయిల నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు సొనగంటి రవిప్రసాద్, వస్కుల సుధాకర్, ఇడం రవికుమార్, అర్ధం రమేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల సంఘం సేవాసదానంలో ఉచిత కంటి వైద్య శిబిరం

దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సేవాసదానంలో శ్రీ మహాలక్ష్మి కంటి వైద్యాశాల వనస్థలిపురం హైద్రాబాద్ వారు 7వ తేది శనివారం ఉదయం 10.00 గంటలనుండి 2.00 గంటల వరకు ప్రభుత్వ పెన్షన్ దారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు..ఆపరేషన్ అవసరంఉన్న వారిని తమ వెంట తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి వసతి కల్పించి తిరిగి దేవరకొండకు చేర్చుతారు అని అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి శుక్రవారం నాడు జరిగిన సమావేశంలో తెలియజేసినారు. ఈ క్యాంపులో చూపించుకోవాల్సిన వారు తమ హెల్త్ కార్డు వెంటతీసుకొని రావాలని వారు తెలిపారు...



## కాట్లా అంజయ్య మృతి చాల బాధాకరం : కేతావత్ భీల్యానాయక్

పీ. ఏ.పల్లి జనవరి 06 వార్త మిర్రర్ : పెద్ద అడిశర్ల పల్లి మండలం లో పావురాల గట్టు గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త కాట్ల అంజయ్య అనారోగ్యం తో మృతి చెందారు..విషయం తెలుసుకున్నా టిపిసిసి మెంబర్ కెతావత్ బీల్యా నాయక్ ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనొధైర్యాని నింపారు .. వారి కుటుంబానికి 5000వేల రూపాయలను ఆర్థికసహాయం అందజేశారు.ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ కాట్లా అంజయ్య నాకు మంచి మిత్రుడు అని వారి మంచితనాన్ని కొనియాడారు.వారి కుటుంబానికి ఎటువంటి హామీని ఇచ్చారు...ఈ కార్యక్రమంలో రఘు నాయక్,శంకర్ నాయక్,కొటేశ్వర్, నాగార్జున, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...




## తెలకపల్లి లో షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్

నాగర్ కర్నూలు జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్, 06/01/2023 : షి టీమ్ గురించి అవగాహనలో భాగంగా ఈ రోజు తెల్కపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో 'షీ టీమ్స్ గురించి ఉపయోగకరమైన అంశాలను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేసిన నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ గారు... ఈ కార్యక్రమంలో తెల్కపల్లి గ్రామ సర్పంచ్ సురేఖ బాలగౌడు పాల్గొని,తెలంగాణలో మహిళలకు రక్షణ కరువు అయ్యింది రాష్ట్రంలో మహిళల మీద వివిధ రకాలుగా దాడులు జరుగుతున్నాయి అని అన్నారు,ఈ మధ్య కాలంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు, అఘాయిత్యాలు, మహిళల రక్షణ కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 1098 పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ వార్డ్ సభ్యుల ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు పుట్టినరోజు సంబరాలు ఆమనగల్లు సీనియర్ నాయకులు గుర్ర%శీ% కేశవులు 53వ పుట్టినరోజు వేడుకలు ఆమనగల్లు మాజీ వార్డ్ మెంబర్లు వస్పుల సాయిలు, పబ్బు పరమేష్ ,పూసల సత్యం,మల్లేష్ నాయక్, జంతుక అల్లాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అదే విధంగా గుర్రం కేశవులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కొత్త సంవత్సరం సందర్భంగా నూతన ఆలోచన విధానాలతో ప్రజలకు సేవ చేయాలని మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షిస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు రూపం వెంకటరెడ్డి ,చంద్ర శేఖర్ రెడ్డి, అడ్వకేట్ దుడ్డు ఆంజనేయులు,శీను నాయక్, రమేష్ నాయక్ ,జంతుకల్లాజీ, కాలే విక్రమ్,ఉప్పల రామచంద్రి,చిన్నయ్య,జంతుక గిరి, వడ్డెమోని శివకుమార్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి కలెక్టర్‌కి వినతి పత్రం

### జడ్పిటిసి అనురాధ పత్యా నాయక్

### గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణం కై స్థలం కేటాయించాలి: జడ్పిటిసి అనురాధ పత్యనాయక్



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ జనవరి 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ పట్టణ ఆవరణలో సర్వే నెంబర్ 730,732 గల భూమిని గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కై స్థలాన్ని కేటాయించగలరని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి అమనగల్ మండల జడ్పిటిసి అనురాధ పత్యనాయక్ ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో కల్వకుర్తి నియోజకవర్గ సభ్యులు ఘర్కా జైపాల్ యాదవ్ కి శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణం కై స్థలం కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది,తక్షణమే ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెంటనే స్పందించి రంగారెడ్డి కలెక్టర్ కి తేదీ:5-3-2022 రోజున గుడి నిర్మాణం కై స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కలెక్టర్ కి లెటర్ రాయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రము ఏర్పాటులో భాగంగా మహానీయులకు సముచిత గౌరవాన్ని కల్పిస్తూ వారియొక్క సంక్షేమ భవనాలు,విగ్రహాలు ఏర్పాటు చేయడం, వారియొక్క ఆశయాలను ప్రజల్లో బలపడటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషి అభినందనీయం అత్యధిక గిరిజన తాండాలు కల్గిన అమనగల్ ప్రాంతంలో స్థలం కేటాయించి శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయుచున్నాం

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038